

ధర్మపురి : బతుకమ్మ ఆడుతున్న మహిళలు



కోరుట్ల: పాత బస్టాండ్ వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు



గొల్లపల్లి: బతుకమ్మ ఆడుతున్న మహిళలు, యువతులు

# సద్దుల సంబురం

## జిల్లాలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

జగిత్యాల, అక్టోబర్ 22: జిల్లాలో సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. తొమ్మిది రోజులుగా భక్తి శ్రద్ధలతో బతుకమ్మ ఆడిన మహిళలు పోయిరా గౌరమ్మ పోయిరా... అంటూ నిమజ్జనం చేశారు. జిల్లాకేంద్రంలోని పోచమ్మవాడ, విద్యానగర్, మార్కండేయ నగర్, వీక్లిబజార్, పురాణిపేట వాడలో మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఆడారు. జగిత్యాల మున్సిపల్ ఆధ్వర్యంలో చెరువుల వద్ద లైటింగ్, చెరువు వద్ద చదును చేసి ఏర్పాట్లు చేశారు. మహిళలు, చిన్నారులు చెరువుల్లోకి దిగకుండా సిబ్బందితో నిమజ్జనం ఏర్పాట్లు చేశారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

కోరుట్ల, అక్టోబర్ 22: పట్టణంలో పలుచోట్ల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. బతుకమ్మ ఆడిన అనంతరం పూల్ వాగు, మినీట్యాంక్‌బండ్, సాయి రామ నది తీరం వరకు డప్పు చప్పుళ్ల మధ్య బతుకమ్మలను నెత్తిన ఎత్తుకొని వచ్చిన మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేసి సత్తుపిండి వంటలను వాయినంగా ఇచ్చిపుచ్చుకున్నారు. వేడుకల్లో మహిళా ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ధర్మపురి, అక్టోబర్ 22: పట్టణంలోని అందంగా అలంకరించిన బతుకమ్మలను మహిళలు భక్తిశ్రద్ధలతో వారివారి వీధి కూడళ్ల వద్ద, పట్టణంలోని నంది చౌక్ వద్ద, లక్ష్మీనర్సింహస్వామివారి దేవస్థానం, గోదావరి ఒడ్డున బతుకమ్మలను ఉంచి బతుకమ్మ ఆడిపాడారు. అనంతరం గోదావరిలో బతుకమ్మలను నిమజ్జనం చేసి వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. బతుకమ్మ సంబురాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, జడ్పీటీసీ అరుణ, కౌన్సిలర్లు అనంతుల విజయలక్ష్మి, జక్కు పద్మ, సంగనబట్ల సంతోషి, పద్మ పాల్గొన్నారు.

సారంగాపూర్/రాయికల్/కొడిమ్యాల, పెగడపల్లి, గొల్లపల్లి, అక్టోబర్ 22: మండలకేంద్రాల్లో బతుకమ్మ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. కొడిమ్యాల గ్రామ పంచాయితీ అధ్వర్యంలో సర్పంచ్ ఏలేటి మమత–నర్సింహరెడ్డి ఘనంగా నిర్వహించారు. చింతల్లపల్లి వెల్లేదారిలో బతుకమ్మ తెప్పెవద్ద జబర్దస్ట్ ఆర్టిస్టులు సందడి చేశారు.



బతుకమ్మను నిమజ్జనం చేస్తున్న యువతి



కలెక్టరేట్: బతుకమ్మ ఆడుతున్న మహిళలు



సారంగాపూర్ : బతుకమ్మ ఆడుతున్న మహిళలు



జిల్లా కేంద్రంలో మోతె చెరువు వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు



జిల్లా కేంద్రంలో బతుకమ్మలతో వస్తున్న మహిళలు



జిల్లా కేంద్రంలో బతుకమ్మలతో వస్తున్న యువతులు, మహిళలు



కోరుట్ల : నిమజ్జన ప్రాంతంలో మహిళల కోలాహలం



కోరుట్ల : నెత్తిన బతుకమ్మతో
మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య, మహిళలు



జగిత్యాలలో బతుకమ్మలతో వస్తున్న మహిళలు





జిల్లా కేంద్రంలో బతుకమ్మలతో వస్తున్న మహిళలు



పెగడపల్లి : మండలకేంద్రంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు